www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 31 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



# తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయాలి

## వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా యు. రమేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

### తెలంగాణలో మార్పు రావాలి

### బీజేపీని బలోపేతం చేయాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తాండూరు, అక్షిత ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా యు. రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం తాండూరు పట్టణం వీరశైవ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బాధ్యత స్వీకార మహోత్సవం పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై యు. రమేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో నంబర్ వన్ పార్టీగా ఎదిగిందని ..మిగతా 2లో



# పార్క్ గోడలపై సంస్కృతి ఉట్టిపడేలా

## మోడల్ పార్కుగా కనకదుర్గ పార్కు

### ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్ ..మిగతా 2లో

# నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

## నీట్ పీజీ పరీక్ష సెంటర్‌ను సందర్శన

### కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీఆర్ పాఠశా లలో ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించి, కేంద్ర ఇన్‌చార్జితో పరీక్ష నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీట్ పిజి పరీక్షకు మొత్తం 180 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 179 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్రం ఇంచార్జ్ కలెక్టర్‌కు వివరించారు. పరీక్ష ..మిగతా 2లో

# బాహు సాఠే రచనలు స్ఫూర్తి దాయకం

## సుంక్లిలో ఘనంగా బాహు సాఠే విగ్రహావిష్కరణ

### గ్రామ అభివృద్ధికి రూ.80 లక్షల నిధులు

### జ్జార్-పెంచికల్‌పాడ్ వయా సుంక్లి బీటీ రోడ్డు, వంతెన నిర్మాణానికి హామీ

### ఎమ్మెల్యే రామారావు పటేల్‌లి



**నిర్మల్, అక్షిత బ్యూరో:** భైంసా మండలం సుంక్లి గ్రామంలో సాహిత్య సామ్రాట్, సామాజిక ఉద్యమ కారుడు అన్న బాహు సాఠే 106వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న బాహు సాఠే విగ్రహాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## పార్క్ గోడలపై సంస్కృతి ఉట్టిపడేలా



**మొదటి పేజీ తరువాయి...**

స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ , ఎమ్మెల్యే మాట్లాడుతూ,కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు.

## నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం



**మొదటి పేజీ తరువాయి...**

రాస్తున్న అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు సిబ్బంది ని ఆదేశించారు. అదనపు సూపరింటిండెంట్ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాశీమిరెడ్డి ,సిఐ ఆదిరెడ్డి ,పరీక్షల ఇంచార్జ్ ప్రొఫెసర్ ఉపేందర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## జిల్లా స్థాయిలో త్రివేణి విద్యార్థిత్రయం ప్రతిభ

**వ్యాసం వాగ్దాటి విజయం**



ఖమ్మం /అక్షిత బ్యూరో : ఖమ్మం జిల్లా స్థాయి వ్యాసరచన వక్తృత్వ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఐవో కార్యాలయంలో నిర్వహించిన పోటీల్లో త్రివేణి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

వక్తృత్వ పోటీలో డి హరి చరణ్ ద్వితీయ స్థానం సాధించి రూ.1,500 నగదు బహుమతి అందుకున్నారు. వ్యాస రచన పోటీలో సోనాక్షి తృతీయ స్థానంలో నిలిచి రూ.1,000 నగదు బహుమతి పొందారు. మరో విద్యార్థిని సారా వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు.

విద్యార్థుల విజయంపై పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు సృజనాత్మక భాషా నైపుణ్యాలను పెంపొందించుకునేలా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు ఇటువంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విజేతలను సిఆర్ ఓ కొత్తగూడ మురళి కృష్ణ,వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న ముస్తఫా సీఆర్వో కొత్తగడ్డ మురళీకృష్ణ క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్ ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

# తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. తెలంగాణలో గత పాలక పార్టీల పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. రెండు పార్టీల పాలనతో తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని, ఆరోపించారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు.

తెలంగాణ గడ్డపై భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కిషన్ రెడ్డి పిలుపు నిచ్చారు. తాండూరు బీజేపీకి అడ్డాగా మారాలని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి





పార్టీని పటిష్టం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బీజేపీని మరింత బలో పేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అన్నారు. పార్టీ కార్యకర్త లను సమన్వయం చేసు కుంటూ ప్రతి మండలం, గ్రామంలో బీజేపీకి బలమైన పునాది ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మార్గ దర్శకత్వంలో జిల్లాలో పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని రమేష్ కుమార్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని, పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యు. రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా అభి నందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## బాహు సాఠే రచనలు
# స్ఫూర్తి దాయకం

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అన్న బాహు సాఠే విగ్రహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి స్వయంగా విరాళంగా అందించి ఏర్పాటు చేయించడం విశేషంగా నిలిచింది. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన రచనలు, కవితల ద్వారా చైతన్యం కలిగించిన మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. గ్రామ యువత, ప్రజలకు అన్న బాహు సాఠే ఆశయాలు, సామాజిక సమానత్వ సందేశం నిరంతరం గుర్తుండేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ముత్యం రెడ్డి చూపిన చొరవను నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే తన రచనలు, కవితల ద్వారా బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. సామాజిక అసమానతలపై పోరాటానికి ఆయన రచనలు స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అన్న బాహు సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**సుంక్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం**

సుంక్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.80 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో



అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో బిజ్జూర్ నుంచి పెంచికల్‌పాడ్ మీదుగా సుంక్లి వరకు బీటీ రోడ్డు, వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వానల్‌పాడ్ నుంచి వంజర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సుంక్లి గ్రామంలో దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

**గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ముథోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి రెండున్నరేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గోదాముల నిర్మాణాలకు మంజూరు చేయించినట్లు చెప్పారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**అన్న బాహు సాఠే ఆశయాలను కొనసాగించాలి : సర్పంచ్**

సుంక్లి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే సమాజంలోని అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు, రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామంలో అన్న బాహు సాఠే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను స్మరించుకునే అవకాశం కలిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతారనే నమ్మకం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వానల్‌పాడ్ సర్పంచ్ వినోద్, బిచ్చూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సుంక్లి సర్పంచ్ సత్యనారాయణ, ముథోల్ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం, భైంసా మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి, సుంకటి పోషటి, మండల సీనియర్ ఎంఆర్‌పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్న బాహు సాఠే అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

### పరీక్షా కేంద్రాల తనిఖీ
### కలెక్టర్ చిత్రా మిశ్రా,
### పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** జిల్లాలో నిర్వహించిన నీట్ పిజి పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.



పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పిజి పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు.

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ పరీక్ష పారదర్శక నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 1505 మంది అభ్యర్థులకు గాను 1471 మంది హాజరుకాగా, 34 మంది గైర్హాజరయ్యారు.

పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో జోరుగా వినాయక విగ్రహాల బుకింగ్లు

### రూ.6 వేల నుంచి రూ.30 వేల వరకు విగ్రహాల కొనుగోలు



**కౌడిపల్లి అక్షిత న్యూస్:** తూప్రాన్ :వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తూప్రాన్ పట్టణంలో వినాయకుని విగ్రహాల బుకింగ్లు జోరుగా సాగుతున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో వివిధ పరిమాణాలు, ఆకృతుల్లో ఉన్న వినాయకుని విగ్రహాలను పెద్ద ఎత్తున ముందస్తుగా బుక్ చేసుకుంటున్నారు. తూప్రాన్ పట్టణంలో వినాయక విగ్రహాల ధరలు సుమారు రూ.6 వేల నుంచి రూ.30 వేల వరకు ఉన్నాయని విగ్రహాల విక్రయ నిర్వాహకులు తెలిపారు. కాలనీలు, యువజన సంఘాలు, వివిధ మండపాల నిర్వాహకులు తమకు నచ్చిన ఆకృతుల్లోని వినాయక విగ్రహాలను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈసారి వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారని, దీంతో వినాయక విగ్రహాల బుకింగ్లకు మంచి స్పందన లభిస్తున్నట్లు విగ్రహాల విక్రయదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ క్లియర్ చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



**చౌటుప్పల్/అక్షిత న్యూస్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం స్టేజి రహదారి నుంచి చౌటుప్పల్ వరకు ఆదివారం జాతీయ రహదారితో పాటు సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్వీస్ రోడ్డులో హైదరాబాద్ వైపు బయలుదేరుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లక్కారం స్టేజి వద్ద ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఈ పరిస్థితిని గమనించి స్వయంగా ఆయన కారు దిగి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రయత్నించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని అక్కడ ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా గమనించి, స్పందించి, పరిష్కారం కోసం స్వయంగా రంగంలోకి దిగిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీరుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

## హరీష్ రావుకు వినతిపత్రం అందజేసిన ఈఎల్వి భాస్కరరావు



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్ రావును ఈ ఎల్ వి భాస్కరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేయడంతో పాటు,రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం తక్షణమే మంజూరు చేసేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని హరీష్ రావును ఇ ఎల్ వి భాస్కర్ కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు .

### శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం

## ఆలయ నిర్మాణంలో భాగస్వామిగా రావుల కరుణాకర్ రెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణ పనులను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ తన దృష్టిలో ఆలయ నిర్మాణం అంటే కేవలం ఒక కట్టడం కాదని ఒక తరానికి భక్తిని , మరొక తరానికి సంస్కృతిని అందించే పవిత్ర కార్యమని నిర్మాణానికి తన వంతుగా మొదటి స్లాబ్ కు కావలసిన పూర్తి సిమెంట్ 1600 బస్తాలు అయిదు లక్షలు తానే సమకూరుస్తానని ఈ మహత్కార్యంలో తమ వంతు సహకారం అందించడం దైవ సేవలో భాగస్వామ్యం కావడమేనని ఇది సాక్షాత్తు భగవంతుని కృపనే అని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , సత్యం సాగర్ , భీమ



కిషోర్ , వేముల సుధాకర్ రెడ్డి , ఉమా మహేశ్వర రెడ్డి , వారణాసి సతీష్ , కౌన్సిలర్ సంజీవ్ , రాజశేఖర్ , చందు , కృష్ణాచారికి అందజేశారు .

ఈ సందర్భగా ఆలయ కమిటీ తరపున అర్చకులు జంగం నటరాజ్ , అనీల్ స్వామి శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

## తుడం దెబ్బ ఇచ్చోడ మండల కమిటీ ఎన్నిక

**ఇచ్చోడ అక్షిత న్యూస్:** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రం లో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుర్వ యశ్వంత్ రావ్, అధ్యక్షులు కోడప నగేష్, ప్రధాన కార్యదర్శి గేడం నాగేందర్, ఉపాధ్యకులుగా పెరుమాండ్ల చరణ్, అడ రవీందర్, వేడుమ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దుర్వ యశ్వంత్ రావ్, సాంస్కృతిక కార్యదర్శ్ కాత్లే ఆనంద రావు,



కోశాధికారి వేడుమ హీరలాల్, సలహా దారులు మెస్రం శంభు, కొడప నగేష్, నైతం జైతు, బైరీ లచ్చన్న, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయిక సుదర్శన్, సోయం విక్రమ్ రాష్ట్ర కార్యనిర్వాణ అధ్యక్షులు పూర్క బాపు రావ్, రాష్ట్ర కార్యదర్శి కోడప నగేష్, జిల్లా అధ్యక్షులు పెందుర్ దాదిరావ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందూరహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్క చిత్రు, నైతం రమేష్, కనక గణేష్, సిడం మురళి కృష్ణ, కాత్లే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా**



**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని,కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకొవాలని,జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని,జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి, టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి మల్లేశం, ఆలేరు మండల అధ్యక్షులు సిద్ధులు, బీబీనగర్ మండల అధ్యక్షులు మహేష్, గుండాల మండల అధ్యక్షులు నరేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, నరసింహ రవి పాల్గొన్నారు.

## ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 30 :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నరేష్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో నరేష్ ముదిరాజ్ పోషించిన పాత్రను వారు గుర్తుచేసుకున్నారు. ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న నరేష్ ముదిరాజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్‌కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు.

# శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి, శివాలయ దేవాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాల్లో పాల్గొన్న మేయర్ అండ్ డిప్యూటీ మేయర్

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్‌ల 2వ డివిజన్ ఏనుగొండలోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి మరియు శివాలయ దేవాలయ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని స్వామివారల దర్శనం చేసుకున్నారు.





ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... “దేవాలయాల పునఃప్రతిష్ఠాపన మరియు ప్రాణప్రతిష్ఠా మహోత్సవాలు ఊరికి, ప్రజలందరికీ శ్రేయస్కరమని తెలిపారు. ఆంజనేయ స్వామివారి అభయ హస్తం, ఆయురారోగ్యాలు, పరమశివుని కరుణాకటాక్షాలు మహబూబ్‌నగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. డివిజన్ స్థాయిలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులను, నిర్వాహకులను ఆయన అభినందించారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్, శేఖర్, మైత్రి యాదయ్య, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభల ఉద్యమనిది సేకరణ



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యాదగిరిగుట్టలో వచ్చేనెల సెప్టెంబర్ 8,9,10 తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బచ్చనగొని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ లో ఏఐవైఎఫ్ మహాసభల విజయవంతం కోరుతూ ఉద్యమనిది, విరాళాలు సేకరణ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలో భారీఎత్తున యువజన కవాతు నిర్వహిస్తున్నట్లు,9,10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులతో మహాసభలు ఉంటాయని, ఈ మహాసభ లకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పాలకులు అవలంబించే విద్యార్థి యువజన విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని వారు అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని. యువత చెడు వ్యసనాలకు చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని, దోపిడీ అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, ఇదే తరుణంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్,టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి,సూర్వి నర్సింహా,ఏఐవైఎఫ్ నాయకులు సింగపంగ రమేష్,గడ్డం యాదగిరి, లాలు,మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్,దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ‘మన్ కీ బాత్’ వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం





**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ప్రధాని నరేంద్ర మోదీ ‘మన్ కీ బాత్’ ప్రోగ్రాం దేశ ప్రజల గుండెచప్పుడుగా మారిందని కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు.


ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా అందించే ‘మన్ కీ బాత్’ సందేశం దేశ పౌరులందరిలో కొత్త ఉత్సాహాన్ని, దేశభక్తిని నింపుతోందన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ప్రధాని మాటల నుండి ఎంతో స్ఫూర్తిని పొందుతున్నారని తెలిపారు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పనిచేసే సామాన్యుల శ్రమను గుర్తించి, వారిని ఈ వేదిక ద్వారా ప్రధాని అభినందిస్తున్న తీరు అద్భుతమని కొనియాడారు.

నేడు మోదీ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలను స్ఫూర్తిగా తీసుకుని, కరీంనగర్ జిల్లా పరిధిలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక ఉత్పత్తుల (వోకల్ ఫర్ లోకల్) ప్రోత్సాహం వంటి సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలందరూ గ్రామగ్రామాన ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దేశ ప్రగతిలో భాగం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వైద రామానుజం, వేస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, వినీత్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాంనుంతల,చిన్న తండాలో.. శ్రీ తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**ఇచ్చిన హామీ మేరకు ఆలయ అభివృద్ధికి రూ.2,00,000/-(రెండు లక్షలతో) సహకారం..**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఆమనగల్ మండలం రాంనుంతల చిన్న తండాలో శ్రీ తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు శ్రీ తుల్జా భవాని మాత నూతన ఆలయ నిర్మాణం, అభివృద్ధి, పెయింటింగ్ పనులకు రూ.2 లక్షలతో సహకారం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాలు మన ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా ఉండటంతో పాటు,మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే పవిత్ర కేంద్రాలని అన్నారు,గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు, ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని,శ్రీ తుల్జా భవాని మాత ఆశీస్సులతో రాంనుంతల చిన్న తండా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు..

ఈ సందర్భంగా తండా ప్రజలు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ,గ్రామాలు,తండాల అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు,



తండా ప్రజల అవసరాలు,సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత మేరకు సహాయం అందించేందుకు ముందుంటున్నారని తెలిపారు,తుల్జా భవాని మాత ఆలయ నిర్మాణానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రూ.2 లక్షలతో ఆలయ నిర్మాణానికి మరియు పెయింటింగ్ పనులకు సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ,అమ్మవారి ఆశీస్సులతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వల్లీ పంతు,మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు,ఆలయ నిర్వాహకులు సీనియర్ నాయకు పంతు నాయక్,సొమ్లు నాయక్, జగన్,వార్డు సభ్యులు వినోద్,భాస్కర్,సీనియర్ నాయకులు జీంత నాయక్,హుమ్లా నాయక్, లాలూ నాయక్, రమేష్, గ్రామ పెద్దలు,భక్తులు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ మచిలీబజార్‌లో బోనాల వేళ అక్రమ అరెస్టులు..

**బీజేపీ జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి , జీ డబ్ల్యూఎంసి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ,**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ మచిలీబజార్‌లో ఆదివారం బోనాల పండుగ జరుగుతున్న వేళ, అధికార పార్టీకి మద్దతు ఇవ్వని వారిని లక్ష్యంగా చేసుకుని పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారని బీజేపీ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో సాంబారాజు మహేష్ , బన్నీ సాయి రాజు, రాహుల్ సంపతిను పోలీసులు అరెస్ట్ చేశారు.

విషయం తెలుసుకున్న జీ డబ్ల్యూఎంసి తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ,







బీజేపీ జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి , మాజీ అధ్యక్షురాలు రావు పద్మ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని సీఐ తో మాట్లాడారు. అనంతరం వారిని విడుదల చేయించారు.

అదే సమయంలో, బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించాలని సీఐ సూచించడంతో, నేతలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

"హిందూ పండుగల వేళ భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పండుగల సమయంలో ఇలాంటి అరెస్టులు, ఆంక్షలు విధించడం ద్వారా ప్రజల్లో భయాందోళనలు కలిగించడం సరికాదు అని పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే స్వేచ్ఛను ప్రజలకు కల్పించాలి" అని బీజేపీ నేతలు అన్నారు.

పండుగ వేళ ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదు.. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ ప్రశాంతమైన వాతావరణం కల్పించాలి అని వారు స్పష్టం చేశారు.

## అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలకి సిమెంటు అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటీ 14వ వార్డు,గాంధీ నగర్ రెండు కుటుంబాలకు నరసింహ చారి,శ్రీనివాస్ చారి. ఇంటి నిర్మాణం సిమెంట్ చేసుకోలేక మధ్యలో నిలిచిపోయిన విషయాన్ని 14వ వార్డు కౌన్సిలర్ బావాండ్ల మంజుల మధు,కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఇద్దరి ఇండ్లకు 100 బ్యాగుల సిమెంట్ ఆదివారం నాడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్,గాంధీ నగర్ కాలనీ బ్రాహ్మ చారి,శేఖర్,చోటు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలలో పాల్గొన్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దంపతులు..



**మీయాపూర్ అక్షిత ప్రతినిధి:** దొప్పలపూడి ప్రమీల- శ్రీనివాసరావు ల ఏకైక పుత్రుడు చిరంజీవి హరీష్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పల్లవి దేవి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవిలు . ఆదివారం రోజు తరంగ బాంక్వెట్ హాల్ , మియాపూర్ లో దొప్పలపూడి ప్రమీల- శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు వారి ఏకైక పుత్రుడు చిరంజీవి హరీష్,, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పల్లవి దేవి ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి శ్రీమతి దోనేపూడి రమాదేవి దంపతులు, వారితో పాటు వీరమాచనేని లక్ష్మణరావు సతీమణి శ్రీమతి పద్మ,, యడ్ల శివశ్రీ వారి సతీమణి శ్రీమతి భార్గవి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్ :** హైదరాబాద్ శంషాబాద్ లోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, పలువురు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

### అధ్యక్ష కార్యదర్శులు..... చెల్లా రామమూర్తి కొత్తూరు పూర్ణచంద్రరావు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ప్రముఖ డాక్టర్ జాస్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ అధ్యక్షులు చల్లా రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కొత్తూరు పూర్ణచంద్రరావు, కోశాధికారిగా ఏదులపురం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గా దంతాల నాగయ్య, సురభి నర్సయ్య, బొలిశెట్టి కృష్ణయ్య వంకాయలపాటి నాగేశ్వరరావు, నారగోని శంకర్, కందరబోయిన వీరస్వామి, మేడి బిక్షమయ్య, సహాయ కార్యదర్శులుగా గజ్జి సోమేశ్వరరావు, పోలిశెట్టి నాగ నరసింహారావు, ఓరుగంటి శ్రీనివాసరావు, బాడిష సత్యం, యాద వెంకటేశ్వర్లు, బరడి రాము, కార్యవర్గ సభ్యులు గా గద్దె మధు, కొత్తూరు శ్రీనివాసరావు, కంచుకొమ్ముల సైదులు, పైడిమర్రి హనుమంతరావు, పెనుగొండ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట్‌లో గుండమోని అంజయ్య నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా కిచ్చన్న లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలోని అమీర్‌పేట్ గ్రామానికి చెందిన గుండమోని అంజయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) విచ్చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండమోని అంజయ్య కుటుంబ సభ్యులకు కేఎల్ఆర్ శుభాకాంక్షలు తెలియజేసి,నూతన గృహంలో సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య, మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు నడికుడ శివ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్,వత్తుల రఘుపతి,శివగంగ టెంపుల్ చైర్మన్ అల్లె కుమార్,మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్,వర్కుల యాదగిరి గౌడ్, అమీర్‌పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు మన్సన్‌పల్లి వెంకటేష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,కమిటీ సభ్యులు కడల భాస్కర్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, అమీర్‌పేట్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోల్లా బాలరాజ్, గళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల నొప్పులు ఇంజెక్షన్లతో తగ్గుతాయనేది కేవలం అపోహ మాత్రమే

### సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ వినయ్ కుమార్




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** మోకాళ్ల నొప్పులు కేవలం ఇంజెక్షన్లతో పూర్తిగా తగ్గిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ఇలాంటి ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కీళ్ల మార్పిడి, రోబోటిక్ సర్జరీలపై ప్రత్యేక వైద్యుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కీళ్లు, మోకాళ్ల నొప్పులతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, వీరికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు.

**అందుబాటులోకి అత్యుత్తమ రోబోటిక్ సర్జరీ**

యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో మోకాలి, కీళ్ల మార్పిడి, షోల్డర్ (భుజం) సమస్యల కోసం అత్యంత ఆధునికమైన పూర్తి స్థాయి రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలను అందుబాటు లోకి తెచ్చినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ ట్రీట్‌మెంట్ ద్వారా మోకాలి జాయింట్స్ ఎలాంటి వంకర లేకుండా, పూర్తిగా నార్మల్ స్థితికి వచ్చేలా నూటికి నూరు శాతం ఖచ్చితత్వంతో చికిత్స అందించడం సాధ్యమవుతుం దని పేర్కొన్నారు. తక్కువ కోత.. కేవలం రెండు రోజుల్లోనే నడక సాధ్యం అవుతుందని తెలిపారు.

అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం, రోబోటిక్ సాంకేతికత తోడుకావడం వల్ల సర్జరీ సమయంలో ఎముక కోతలు (బోన్ కట్స్) చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు వివరించారు. దీనివల్ల రక్తస్రావం, నొప్పి చాలా తక్కువగా ఉండి, సర్జరీ జరిగిన కేవలం రెండు రోజుల్లోనే పేషెంట్‌ను సొంతంగా నడిపించడం జరుగుతుందని అన్నారు. అలాగే, కీళ్ల మార్పిడిలో సాధారణంగా వాడే స్టీల్ ఇంప్లాంట్స్‌కు భిన్నంగా.. అత్యంత నాణ్యమైన, సుదీర్ఘ కాలం మన్నికగా ఉండే 'ఆక్సినియం ఇంప్లాంట్స్' మెటల్ సిరామిక్ అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నట్లు తెలిపారు.

**క్రీడా గాయాలకు ప్రత్యేక చికిత్సలు**

ఆర్థోపెడిక్ సేవలతో పాటు హిప్ జాయింట్ రీప్లేస్‌మెంట్, షోల్డర్ రీప్లేస్‌మెంట్ వంటి అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని వైద్య బృందం తెలిపింది. ముఖ్యంగా క్రీడాకారులకు అయ్యే గాయాలకు (స్పోర్ట్స్ ఇంజూరీస్) వేగవంతమైన చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. క్రీడా గాయాల బారిన పడిన వారు ఉదయం హాస్పిటల్‌కు వస్తే పరీక్షలు నిర్వహించి, అధునాతన పద్ధతిలో చికిత్స పూర్తి చేసి, సాయంత్రానికల్లా డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లేలా డే-కేర్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వైద్యులు ఈ సమావేశంలో వెల్లడించారు. మోకాళ్లు, కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు కాలయాపన చేసి సమస్యను జటిలం చేసుకోవద్దని, ఆధునిక రోబోటిక్ వైద్య విధానాలను ఉపయోగించుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్స్ సతీష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం ..

### అట్టేపల్లి రామప్రభు..

### ఎం.ఎ.నగర్ కాలనీలో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న రామప్రభు..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ ప్రజా సమస్య లపై ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న అట్టేపల్లి రామప్రభు ఎం. ఎ.నగర్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై, అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్ల సమస్యలను స్థానికులు రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన రామప్రభు , ప్రజల సమస్యలను కేవలం విని వెళ్లడం కాదు పరిష్కారం జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు.

కాలనీలోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే దిశగా తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం. ఎ నగర్ కాలనీ వాసులు

అనిల్ ముదిరాజ్, శరత్, యాదయ్య, దశరథ్, నరసింహా గౌడ్, , గణేష్ గౌడ్, సాకలి మారుతి , గురు పాండు, రామస్వామి, శంకర్ నాయక్, తిరుమల సాగర్, మహేష్.బి, పి. శ్రీనివాస్, రామ కృష్ణ,యాదయ్య, గోపాల్, బలరాజ్, నాని, కాసయ్య, వేణుగోపాల్ రెడ్డి, కురుమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తము,అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్,పల్లాపు శ్రీను, బి.నవీన్, ఎస్.శివ, ఎస్.గణేష్, టి.శ్రీకాంత్,మహేష్,కె.నాని,నరసింహ పి.వెంకటస్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటూ, తదితరులు పాల్గొన్నారు. ప్రజల మధ్యే ఉంటాం ప్రజల సమస్యలపై పోరాడుతము పరిష్కారం సాధించే వరకు వెనక్కి తగ్గం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద

# తారు రోడ్డు పనులకు శంకుస్థాపన

### ప్రజా సమస్యల పరిష్కారానికి మేయర్ ప్రత్యేక చొరవ

### రాకపోకలకు మరింత సౌకర్యం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ సాధారణ నిధులతో రూ.33 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టారు తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద సరైన రోడ్డు సౌకర్యం లేక స్థానిక ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కరీంనగర్ నగర మేయర్ "కొలగాని శ్రీనివాస్" ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

తీగలగుట్టపల్లి రైల్వే గేట్ నుండి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు సౌకర్యం సరిగా లేక ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో మేయర్ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల కొరత ఉందని ఆర్అండ్‌బీ అధికారులు మేయర్‌కు తెలియజేయడంతో, ప్రజలు మరింత కాలం ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ మార్గంలో సమస్యను పరిష్కరించాలని మేయర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా మున్సిపల్ సాధారణ నిధులు ఎమ్ జి ఎఫ్ నుంచి రూ.33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.

అందులో భాగంగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ స్కీం కింద ఆర్ఓబీ నిర్మాణానికి దాదాపు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించారని, ఆ నిధులతో చేపట్టిన ఆర్ఓబీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ నగరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని మేయర్ పేర్కొన్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందించడమే నగర పాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు నగర పాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద తారు రోడ్డు నిర్మాణం పూర్తయితే రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.

రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ అన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణయించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగర పాలక సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మేయర్ తీసుకున్న చొరవను స్థానికులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నువ్వు నాకు నేను నీకు

# మనమందరం దేశానికి రక్ష

### ముఖేష్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో రక్షబంధన్ వేడుకలు

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రమైన లింగాలలోని మాస్టర్ ముఖేష్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో కరాటే శిక్షణ పొందుతన్న విద్యార్థులు ఆదివారం ఒకరినొకరు రాఖీలు కట్టుకొని పరస్పర రక్షణ, సోదర భావాన్ని చాటుకున్నారు. సోదర సోదరీమణుల ప్రేమనురాగాలకి, ఆత్మీయతానుబందానికి రక్షణత్వానికి ప్రతికగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఆదివారం నిర్వహించారు.





విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలను కట్టి సోదర భావాన్ని చాటారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమందరం దేశానికి రక్ష అనే సందేశాన్ని చాటారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు, కోచ్ మాస్టర్ ముఖేష్ రాఖీ పండుగ గా విశిష్ట, ఔనత్యాన్ని వివరిస్తూ రక్షాబంధన్ కేవలం అన్న చెల్లెల బంధానికి పరిమితం కాకుండా సమాజంలో పరస్పర ప్రేమ, సామరస్యం, రక్షణ భావాలను పెంపొందించే పండుగ అని అన్నారు. విద్యార్థి దశ నుంచే సంస్కృతి, సాంప్రదాయాలు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కటి క్రమశిక్షణ అలవర్చుకుంటూ తోటి వారిని గౌరవించడం, పరస్పర సోదర భావాలతో మేలుగుతూ చదువుతో పాటు ఆత్మ రక్షణ క్రీడైనా మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని సూచించారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపీ స్పోర్ట్స్ సెల్ కన్వీనర్‌గా కృష్ణ మూర్తి చారి



**పటాన్ చేరు అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వివిధ సెల్ లకు కన్వీనర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ గా కంజర్ల కృష్ణమూర్తి ని నియమించారు, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధి చెందే విధంగా నిర్వహిస్తానని, భారతీయ జనతా పార్టీ యొక్క సిద్ధాంతాలను మరియు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని కృష్ణమూర్తి అన్నారు.

## ఉపాధ్యాయుడు మలిదశ ఉద్యమ నాయకులు వెంకటేశ్వర శర్మకి సన్మానం

### రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ఉపాధ్యాయుడు మలిదశ ఉద్యమ నాయకులు వెంకటేశ్వర శర్మ కి సన్మానం,రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అచ్చంపేట యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ మంచి మనసున్న అన్న ఎక్కడ కలిసినా కానీ ఆప్యాయంగా పలకరించి అనురాగాల్లో పాలుపంచుకొని అన్నదమ్ముల వలె పలకరింపు మంచి గుణమున్న అన్న వెంకటేశ్వర శర్మ రిటైర్డ్ ఫంక్షన్ సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం జరిగింది వెంకటేశ్వర శర్మ కి సన్మానం చేసిన వారిలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ గౌరవాధ్యక్షులు అశు మరియు యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కాజామీయ మరియు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**నిడమనూరు, అక్షిత న్యూస్ :** నిడమనూరు మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో ఆదివారం రోజున మాధగోని అంజి - నాగమణి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరిందని, ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిడమనూరు గ్రామ సర్పంచ్ శేషరాజు సంధ్యా శ్రీనివాస్, కుంచెం సతీష్, కమ్మాల శ్రీను యాదవ్, మేరెడ్డి వెంకటరమణ, వీరేశం, గ్రామ పెద్దలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice AKSHITHA NATIONAL DAILY

# డివిజన్ 241 బీఆర్ఎస్ కార్పొరేటర్ టికెట్ రేసులో కాసాని శ్రీధర్ ముదిరాజ్ ముందంజ..

## మక్తా-మహబూబ్‌పేట్‌లో బలమైన ఆశావహుడిగా కాసాని శ్రీధర్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా--మహబూబ్‌పేట్ డివిజన్ 241లో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ తరపున కార్పొరేటర్ టికెట్ ఆశిస్తున్న వారిలో కాసాని శ్రీధర్ ముదిరాజ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది.స్థానిక ప్రజలతో సన్నిహిత సంబంధాలు, యువతతో అనుబంధం, ప్రజా సమస్యలపై స్పందించే తత్వంతో కాసాని శ్రీధర్ ముదిరాజ్ రాజకీయంగా చురుకుగా ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు తెలిపారు.

### కాసాని కుటుంబానికి రాజకీయ నేపథ్యం

కాసాని శ్రీధర్ ముదిరాజ్ కుటుంబానికి రాజకీయంగా మంచి అనుభవం ఉంది. ఆయన తండ్రి కాసాని రామాంజనేయులు గతంలో మాజీ ఉపసర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించారు.

అదేవిధంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల ఎంపీగా రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. కాసాని కుటుంబానికి ఉన్న రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం శ్రీధర్ ముదిరాజ్‌కు అదనపు బలంగా మారుతున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది.డివిజన్ 241లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం, డివిజన్ అభివృద్ధి కోసం కాసాని శ్రీధర్ ముదిరాజ్‌కు అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు.

"పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే ప్రజల ఆశీస్సులతో గెలిచి, డివిజన్ 241 అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాం. ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం" అని ఆయన అనుచరులు తెలిపారు.డివిజన్ 241లో బీఆర్ఎస్ కార్పొరేటర్ టికెట్ రేసులో కాసాని శ్రీధర్ ముదిరాజ్ పేరు ముందువరుసలో వినిపిస్తుండటంతో స్థానిక రాజకీయ వర్గాల్లో ఆయన అభ్యర్థిత్వంపై ఆసక్తి నెలకొంది.

# ప్రభుత్వం సూచించిన వంగడాలకే బోనస్ మేకల ఋష్యేంద్రమణి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి వంగడాలు సాగు చేస్తేనే క్వింటాలుకు రూ.500లు బోనస్ ఇస్తారని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి మేకల ఋష్యేంద్రమణి విలేఖరులకు తెలిపారు. బోనస్ పొందాలంటే సాగు చేసే రైతులు ప్రభుత్వం సూచించిన 7 రకాల వరి వంగడాలను చేయాలని, టీ అగ్రిఫీల్డ్ పోర్టల్ లో డీలర్లు, రైతులు, అధికారులు సెప్టెంబర్ 10లోగా నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు అక్కడనే సాగు చేస్తున్న వివరాలను వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు తాము అమ్మిన విత్తనాల వివరాలు సాగు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సాగు చేసుకున్న పొలంలోని విత్తనాలు కూడ స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిర్ణిత గడవులో నమోదు చేసుకుని దాన్యం పై బోనస్ రూ. 500 పొందాలని ఆమె కోరారు.

# పోనుగోడులో ఘనంగా ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు..

## బోనం ఎత్తుకున్న గరిడేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు..

## పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు దంపతులు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగాయి మహిళ భక్తులతో బోనాలు ఎత్తుకొని మేళ తాళాలతో ఏటాపోతులతో డబ్బు చప్పులతో అమ్మవారికి బోనం సమర్పించిన సర్పంచ్ కటకం వేణు.గ్రామంల్లో సకాలంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని పిల్ల పాపలు సుఖ



సంతోషాలతో ఉండాలని సకల జనులు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఉత్సవాల్లో ఆనవాయితీ ప్రకారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో. టి పి సి సి ఆర్గనైజేషన్ సెక్రటరీ కటకం ఆషా రమేష్. మార్కెట్ కమిటీ డైరెక్టర్. నందిపాటి కోటయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు నేలపట్ల వెంకటేశ్వర్లు. వార్డు మెంబర్లు నందిపాటి నాగమణి వెంకన్న. రామ్. మధు. నందిపాటి నలిని రమేష్. పోలంపల్లి సైదులు సజ్జల నాగిరెడ్డి. చామకూరి గురుస్వామి. వేముల దమయంతి. కటకం శ్రీనివాస్. నక్క మట్టయ్య. రెడ్డిపల్లి సైదులు.నందిపాటి నరేష్ ఒగ్గు మహేష్. చిట్టికెలా రాహుల్. నందిపాటి పృథ్వి. నందిపాటి రామకృష్ణ. షేక్ సైదులు. కోడి మల్లయ్య. చామకూరి సుధాకర్. ఆవుల నాగయ్య. చామకూరి వెంకన్న.నక్క వెంకన్న. ఆఫ్రిది. మంగ సుధాకర్. జూలకంటి నరేష్. పంతంగి మహేష్ జూలకంటి భరత్. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎస్సీ ఎస్టీ తరహాలో బీసీ గణన చేపట్టాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్




**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** ఎస్సీ ఎస్టీ తరహాలో బీసీ గణన చేపట్టాలని ఇప్పటికే అనేక దశాబ్దాలుగా బీసీలు వివక్షతకు గురవుతున్నారని అందువల్ల ఇప్పుడు జరుగుతున్న జన గణనలో కులగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జన గణనలో ఎస్సీ ఎస్టీలను లెక్క కట్టినట్లుగా బీసీలను లెక్కించాలని లేకపోతే బిజెపి పార్టీ దాని మిత్రపక్షాలు తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జాతీయ కుల గణన చేస్తున్న క్రమంలో ఎస్సీ ఎస్టీలకు లెక్కలు ఉన్నట్లే బిసి కులాల లెక్కలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన లాగానే జనగణలలో బీసీల సంఖ్యను నమోదు చేయాలని ప్రస్తుతం కులగణ న లో భాగంగా ఉన్న ప్రస్తుత ప్రశ్నావళి ని రద్దు చేయాలని స్పష్టంగా ఉండే కొత్త ప్రశ్నావళి రూపొందించాలని జనాభాకు చెందిన సమాచార డేటా దుర్వినియోగం కాకుండా చూడాలని కచ్చితంగా డేటా లేకపోతే విద్య ఉపాధి సంక్షేమం సరిగా అమలు చేయలేమని రాజకీయ పార్టీలు నిపుణులతో సంప్రదించి కొత్త ప్రశ్నవళి రూపొందించాలని తెలంగాణ బీహార్లలో అవలంబించిన విధానాలు అనుసరించాలని ఆయన సూచించారు,

అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించేందుకు కొంతమంది అధికారులు ప్రయత్నిస్తున్నారని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళికల కింద కేటాయించిన నిధులను దారి మళ్ళించటం లేదా సంక్షేమ అభివృద్ధికి సక్రమంగా వినియోగించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు విజ్ఞప్తి చేశారు

షెడ్యూలు కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారిపై జరుగుతున్న అఘాయిత్యాల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చూడటానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపప్రణాళిక నిధులను ఎలాంటి మళ్ళింపు లేకుండా జనాభా ఆధారంగా ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి సంక్షేమ కోసం మాత్రమే ఖచ్చితంగా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాతృమూర్తి ఈశ్వరమ్మకు ఘన నివాళి

## కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం





**తాండూరు అక్షిత ప్రతినిధి:** దేవనూర్ గ్రామానికి చెందిన లింగమంతుల ఈశ్వరమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. ఆదివారం తాండూరు పట్టణంలోని పురాతన, ప్రసిద్ధ శ్రీ భావిగి భద్రేశ్వర ఆలయ దాసోహంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు, స్థాని కులకు కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. మాతృమూర్తి ఈశ్వరమ్మను స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడిని ప్రార్థించారు.

కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. లింగ మంతుల ఈశ్వరమ్మ తమ కుటుంబానికి ఎంతో ఆదర్శప్రాయమైన మాతృ మూర్తి అని తెలిపారు. ఆమె తమకు అందించిన ప్రేమ, ఆప్యాయత, విలువలు, చూపిన మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని, పేర్కొన్నారు. ఆమె ఆశ యాలను, విలువలను జీవితంలో కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. మొదటి వర్ధంతి సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆత్మకు శాంతి చేకూరాలని, కోరు కున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిగింది.